లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా మహేందర్

మహేందర్ స్వామిదాస్

ములుగు రూరల్, అక్టోబర్ 1 : ములుగు యూనిట్ చీఫ్ లీగల్ ఎయి డ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా బానోత్ స్వామిదాస్ ని యమితులయ్యారు. ఆదివారం వీరికి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి లలిత శివజ్యోతి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ టీ మాధవి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు ఈ నియామకం జరిపినట్లు వివరించారు. అనంతరం మహేందర్, స్వామిదాస్ న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు.

ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తు చేసుకోవాలి

ములుగురూరల్, అక్టోబర్ 1 : నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఈ నెల 13లోగా ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో పాణిని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 10న స్కాలర్‌షిప్ కోసం పరీక్ష జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఆదాయ సర్టిఫికెట్‌తో పాటు పూర్తి వివరాలతో http//www.bse.telangana.gov.in అనే వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలుంటే హెచ్ఎంలకు అందించాలని పేర్కొన్నారు. సందేహాలకు 8919667838 నంబర్‌లో సంప్రదించాలని డీఈవో సూచించారు.

అంగీకార పత్రాలు అందజేస్తున్న యువకుడు

అవయవ దానానికి ముందుకు రావాలి

వెంకటాపురం (నూగూరు), అక్టోబర్ 1 : యువత అవయవ దానానికి ముందుకు రావాలని హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి జీవన్‌దాన్ సంస్థ పీఆర్వో మహిపాల్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం అవయవ దానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవయవ దానం చేసే వారు లేక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం యువతీ యువకుల నుంచి అవయవ దానం రిజిస్ట్రేషన్ పత్రాలను స్వీకరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహన్‌రావు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, న్యాయవాది చిడెం రవికుమార్, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

దళితబంధును ఓర్వలేకపోతున్న కాంగ్రెస్

పలిమెల, అక్టోబర్ 1 : రాష్ట్ర ప్రభుత్వం దళితులకు దళితబంధు ఇస్తే మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఓర్వలేక పోతున్నారని పంకెన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మోతే కిష్టయ్య, నాయకులు విమర్శించారు. కొన్ని రోజులుగా కాంగ్రెస్ కార్యకర్తలు సోషల్ మీడియాలో మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుపై చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఆదివారం వారు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్ట మధు, ప్రభుత్వ పథకాలపై తప్పుడు ఆరోపణలు చేసినా, దళిత బంధును అడ్డుకున్నా సహించేది లేదని హెచ్చరించారు. పాగె మోహన్, పాగె సురేశ్, ఎర్రి సుధాకర్, మేకల రాజక్క, చిలుముల సంతోష్, కమ్మల రంజిత్, పాగె సంతోష్, బొచ్చు తిరుపతి, కలుగూరి వెంకటి, దుర్గం రమేవ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నలుగురికి జరిమానా

మంగపేట అక్టోబర్ 1 : మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన పీ రమేష్, ఎం శివకృష్ణ, చడా యుగందర్, ఎండీ వాజీద్‌కు రూ. 10 వేల చొప్పున ములుగు సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శనివారం జరిమానా విధించినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని ఈ సందర్భంగా ఎస్సై వాహనదారులను హెచ్చరించారు.

మంగపేట : శ్రమదానం చేస్తున్న సాంబశివరెడ్డి బృందం

తాడ్వాయి : మేడారం మ్యూజియం ఆవరణలో..

కన్నాయిగూడెంలో బెటాలియన్ పోలీసులు

ఊరూరా స్వచ్ఛ భారత్

- శ్రమదానం చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- చెత్తా చెదారం, పిచ్చి మొక్కల తొలగింపు
- పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపు

మంగపేట, అక్టోబర్ 1 : మండలంలోని అకినేపల్లిమల్లారంలో ఆదివారం వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ రైతు నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు స్ఫూర్తితో శ్రమదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్, రసాయన ఎరువులకు సంబంధించిన వ్యర్థాలు పర్యావరణానికి హానికరమని, రైతులు పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తున్న స్వచ్ఛంద కార్యకర్తలు, సంస్థలను ఈ సందర్భంగా సాంబశివరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ ప్రతినిధులు చెట్టుపల్లి తిరుపతిరావు, జెడ్డి పూర్ణచందర్ బాలాజీ, పసుపులేటి కార్తీక్, మందడపు సాంబశివరావు, లక్ష్మణ్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేటలో..

గోవిందరావుపేట : మండలంలోని గోవిందరావుపేట, పస్రా పీహెచ్‌సీల్లో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోవిందరావుపేటలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ లావుడ్యా లక్ష్మి పాల్గొని గంట పాటు దవాఖాన ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సుకుమార్, చంద్రకాంత్, మధు, హెల్త్ అసిస్టెంట్లు జంపయ్య. కృష్ణతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మేడారంలో..

తాడ్వాయి : మండలంలోని మేడారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించారు. సర్పంచ్ చిడం బాబురావు నేతృత్వంలో సిబ్బంది, విద్యార్థులు ఆదివాసీ మ్యూజియంతో పాటు ఇంగ్లిష్ మీడియం పాఠశాల ఆవరణలోని చెత్తా చెదారంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొర్నిబెల్లి సతీశ్‌కుమార్, మ్యూజియం అసిస్టెంట్ క్యూరేటర్ కుర్సం రవి తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : శ్రమదానం చేస్తున్న డీఎంహెచ్‌వో

కన్నాయిగూడెంలో..

కన్నాయిగూడెం : మండలంలోని సీఆర్‌పీఎఫ్ ఏ39 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వినీత్, ఎస్సై సురేశ్ ఆధ్వర్యంలో ఆదివారం సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు తుపాకులగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల, పోలీస్‌స్టేషన్ ఆవరణలో చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

తల్లిదండ్రులను సక్రమంగా చూసుకోవాలి

కృష్ణకాలనీ, అక్టోబర్ 1 : వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వారి పిల్లలు సక్రమంగా చూసుకోవాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ అన్నారు. ఆదివారం మున్సిపల్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఈరెల్లి నాగేశ్వర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథులుగా హాజరైన చైర్పర్సన్, అసిస్టెంట్ కలెక్టర్ వృద్ధులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయ లక్ష్మి, మెడికల్ అధికారి ఉమాదేవి, సీడీపీవో అవంతి, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.



వృద్ధులను సన్మానిస్తున్న భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్, అసిస్టెంట్ కలెక్టర్

ప్రధానోపాధ్యాయుడు రమేశ్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజం

ములుగు రూరల్, అక్టోబర్ 1 : ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఏళ్ల మధుసూదన్ అన్నారు. మండలంలోని దేవగిరిపట్నం ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం తౌటం రమేశ్ బదిలీ కాగా ఆదివారం ఆయనకు ఎస్టీయూ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు హెచ్ఎంకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం మధుసూదన్ మాట్లాడుతూ హెచ్ఎంగా రమేశ్ 8 ఏళ్ల పాటు విద్యార్థులు, పాఠశాల ప్రగతికి ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో డీఈవో పాణిని, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, రామ్మూర్తి, రవి, శ్రీధర్, రవీందర్, రాజు, కే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రామన్న పర్యటనపై

సన్నాహక సమావేశం

- కేటీఆర్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేయాలి
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

వరంగల్, అక్టోబర్ 1 : రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఈ నెల 6న నగర పర్యటనకు వస్తున్న నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను ఆదేశించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మేయర్ గుండు సుధారాణితో కలిసి ఆయన కేటీఆర్ పర్యటనపై ప్రభుత్వ శాఖల అధికారులతో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ఈ నెల 6న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా వరంగల్ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల పరిధిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఉంటాయన్నారు. వాటికి సంబంధించిన శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ పశ్చిమ నియోజవర్గంలో మంత్రి కేటీఆర్ ఉదయం పర్యటిస్తారని, అనంతరం తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో భారీ స్థాయిలో నిర్వహించే సంక్షేమ సభలో మంత్రి కేటీఆర్ పాల్గొంటారని చెప్పారు. ఈ సంక్షేమ సభకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. రెండు నియోజకవర్గాల పరిధిలో మంత్రి కేటీఆర్ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ త్వరలో వస్తుందన్నారు. సమస్యలు తలెత్తకుండా పోలీసులు బారీ బందోబస్తు చేపట్టాలన్నారు. సమావేశంలో జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, డీసీపీ బారీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ కుమార్, కుడా ప్లానింగ్ అధికారి అజిత్‌రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు